# శ్రీ సయ్యద్ ముఖాసిర్ షా

శ్రీ సయ్యద్ ముఖాసిర్ షా 1979 వ సంవత్సరం మార్చి 26 వ తేదీన శాసన పరిషత్తు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికై 1980 వ సంవత్సరం జూన్ 30 వ తేదీ వరకు, తిరిగి 1981 వ సంవత్సరం ఫిబ్రవరి 23 వ తేదీ నుండి 1985 వ సంవత్సరం మే 31 వ తేదీ వరకు ఆ పదవిలో కొనసాగారు.

వీరు 1932 వ సంవత్సరం మార్చి 15 వ తేదీన ఆదిలాబాదు జిల్లాలో శ్రీ సయ్యద్ ముదాసిర్ షా, శ్రీమతి అజీజ్ ఉన్నీ షా బేగంలకు జన్మించారు. హైదరాబాదులోని బద్రుక కళాశాల నుండి బి.కామ్. పట్టాను పొందారు.

వీరు 1968 వ సంవత్సరం జూలై 1వ తేదీ నుండి 1974 వ సంవత్సరం జూన్ 30 వ తేదీ వరకు, 1974 వ సంవత్సరం జూలై 1 వ తేదీ నుండి 1980 వ సంవత్సరం జూన్ 30 వ తేదీ వరకు ఆదిలాబాదు స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి, తిరిగి 1980 వ సంవత్సరం జూలై 1 వ తేదీ నుండి 1985 వ సంవత్సరం మే 31 వ తేదీ వరకు శాసన పరిషత్తు నామినేటెడ్ సభ్యులుగా ఉన్నారు. వీరు 1970 వ సంవత్సరం డిసెంబరు 17 వ తేదీన శాసన పరిషత్తు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికై 1974 వ సంవత్సరం జూన్ 30 తేదీ వరకు, 1974 వ సంవత్సరం జూలై 4 వ తేదీ నుండి 1979 వ సంవత్సరం మార్చి 24 వ తేదీ వరకు పని చేసారు.

వీరు 1970-71 సంవత్సరంల మధ్యకాలంలో ప్రభుత్వ లెక్కల సమితి సభ్యులుగా, 1971-72, 1972-73 సంవత్సరంల మధ్య కాలంలో విశేషాధికారాల సమితి, అర్జీల సమితి అధ్యక్షులుగా పనిచేసారు.

శ్రీ ముఖాసిర్ షా లండన్‌లో జరిగిన 31 వ కామన్ వెల్త్ పార్లమెంటరీ సదస్సుకు హాజరైనారు. వీరు ఇంగ్లాండు, పశ్చిమ జర్మనీ, సౌదీ అరేబియా దేశాలలో పర్యటించారు.

శ్రీ సయ్యద్ ముఖాసిర్ షా 1992 వ సంవత్సరం అక్టోబర్ 17 వ తేదీన మరణించారు.